తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 30 - 07 - 2025 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 2




# కష్టపడి ఇష్టంగా చదువుకోవాలి

**ప్రజావారధి/ఆలేరు టౌన్**

చిన్నవయస్సులోనే ఎంతో కష్టపడి ఇష్టంగా చదివితే మంచి ప్రయోజకులు అవుతారని డీఈవో సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల

## డీఈవో సత్యనారాయణ

మధుసూదన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రచ్చ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రచ్చ రాంనర్సయ్య, డాక్టర్ చిలుకు స్వామి, ఏఎన్ఎం అనుజ సహకారంతో 120 విద్యార్థులకు ఉచిత క్రీడాదుస్తులు, బూట్లు, బెల్ట్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కత్తి నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ బెంజరం రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



## బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా సురేష్ గౌడ్

ప్రజావారధి/శాలిగౌరారం



బీఆర్ఎస్ శాలిగౌరారం గ్రామశాఖ అధ్యక్షునిగా నిమ్మల సురేష్ గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షునిగా తాటిపాముల హేమాద్రి, ప్రధాన కార్యదర్శిగా కంది వీరసోములు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గుజిలాల్ శేఖర్‌బాబు, మండల యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్, బట్ట వీరబాబు, బండారు మహేష్, రాపాక రాజు, బట్ట చిన్న సైదులు, రూపాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గ్రామ నూతన కార్యవర్గాన్ని అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో

# శివరాజ్‌కు ప్రథమ స్థానం

ప్రజావారధి/శాలిగౌరారం




పాండిచ్చేరిలో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించిన జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన వరికుప్పల శివరాజ్ ప్రథమ స్థానం సాధించారు. వివిధ రాష్ట్రాల నుంచి 1500 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూర్ నుండి అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ నుండి వరికుప్పల శివరాజ్ పాల్గొన్నారు. కటాస్ స్పారింగ్ పోటీ అండర్-21 విభాగంలో శివరాజ్ మొదటి స్థానం సాధించి ఛాంపియన్ షిప్ ట్రోఫీ, ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివరాజ్‌ను పలువురు అభినందించారు.

# 102 అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలంలోని గర్భిణీలు, బాలింతలు 102 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం మండల వైద్యాధికారిణి డాక్టర్ సూర్యశిల్ప కోరారు. మంగళవారం 102 అంబులెన్సు సేవల గురుంచి గర్భిణీ, బాలెంతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శనివారం మండలంలోని అన్ని గ్రామాల గర్భిణీలను, బాలింతలను వారి ఇంటి దగ్గరికి వెళ్లి శాలిగౌరారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం వారికి మందులు ఇచ్చి సురక్షితంగా తిరిగి ఇంటి వద్దకు చేర్చడంలో 102 అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతివారం రెండు రోజులు గర్భిణీ, బాలింతలను ఆసుపత్రికి సురక్షితంగా తీసుకవచ్చి తమకు సేవలు అందించడంలో 102 వాహనం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు 102 సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, పీహెచ్ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్లు దయామణి, మరియా, 102 అంబులెన్స్ పైలెట్ బొడిగే రమేష్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.